

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: చినవెంకన్న నిత్యాన్నదాన ట్రస్టుకు పెదపాడు మండలం దుగ్గిరాలకు చెందిన వడ్లపట్ల శ్రీధర్ కుటుంబ సమేతంగా రూ.1,00,116 విరాళంగా అందజేశారు.



చిన్నారులకు అస్వస్థత

నేపాళం చెట్టు కాయలను తిని వలస కుటుంబాలకు చెందిన ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. 10లో



మహిళలకు పెరిగిన గౌరవం

రాష్ట్రంలో మహిళల గౌరవాన్ని పెంచిన ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలుస్తారని మంత్రి కారుమూరి అన్నారు. 10లో

సార్వత్రిక సమరానికి సన్నద్ధం

ఎన్నికల 'వ్యూహం'

- ఏలూరులో 30న సీఎం జగన్ భారీ సన్నాహక సభ
- క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు ఎంపీ, ఎమ్మెల్యేలు,
- భారీ ఏర్పాట్లలో నిమగ్నమైన పార్టీ నాయకులు
- రీజనల్ కో–ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి ప్రత్యేక సమావేశం



ఏలూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, చిత్రంలో రీజనల్ కో–ఆర్డినేటర్, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎంపీ కోటగిరి శ్రీధర్, పార్టీ ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

సాక్షి ప్రతినిధి, ఏలూరు : చల్లటి చలిగాలులు వీ స్తోన్న వేళ.. సార్వత్రిక ఎన్నికల సెగ మొదలైంది. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ సీపీ తమదైన శైలిలో పథక రచన చేస్తోంది. ప్రతిపక్ష పార్టీలను చావుదెబ్బ కొట్టేందుకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యూహాన్ని అమలు చేసేం దుకు పార్టీ ముఖ్యనేతలు సమాయత్తమవుతున్నా రు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పార్టీని మ రింత బలోపేతం చేస్తూ కేడర్‌లో నూతన ఉత్సా హాన్ని నింపేందుకు కసరత్తు మొదలైంది. ఏలూరు లో పార్టీ జిల్లా కార్యాలయంలో రీజనల్ కో–ఆర్డినే టర్, ఎంపీ పి.మిథున్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ముఖ్యనేతలంతా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజుతో పాటు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎంపీ అభ్యర్థి కారు మూరి సునీల్‌కుమార్ యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్య చౌదరి, పుప్పాల వాసుబాబు, తెల్లం బాలరాజు, దూలం నాగేశ్వరరావు, మేకా వెంకటప్రతాప అప్పా రావు, గ్రంధి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కవురు శ్రీనివా సరావు, జయ మంగళ వెంకటరమణ, సమన్వయ కర్తలు కంభం విజయరాజు (చింతలపూడి), గుడాల గోపి (పాలకొల్లు), పీవీఎల్ నర్సింహరాజు (ఉండి), ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, నగర మే యర్ షేక్ నూర్జహాన్, ప్రజాప్రతినిధులంతా ఎన్ని కల్లో అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు.

ఏలూరుకు సీఎం జగన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాక్షేత్రం లోకి అడుగుపెట్టేందుకు ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే భీమిలిలో ఈనెల 27న ఉత్తరాంధ్ర ఎన్ని కల సన్నాహక సభను నిర్వహిస్తుండగా.. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలో ఏలూ రులో ఎన్నికల సన్నాహక సభను ప్రతిష్టాత్మకంగా చేపట్టేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు సన్నద్ధమవుతు న్నారు. ఈ నెల 30న మధ్యాహ్నం 2 గంటల నుంచి ఏలూరులో సన్నాహక సభను భారీ ఎత్తున లక్ష లాది మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, నేతలతో చేపట్టేందుకు ఏర్పాట్లు ప్రా రంభించారు. ఈ సభ నుంచే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నేతలకు, శ్రేణులకు దిశాని ర్దేశం చేయనున్నారు.

సరికొత్త వ్యూహంతో..

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయంగా చైతన్యవంతమైన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు లక్ష్యంగా సరికొత్త వ్యూహాన్ని అమలు చేసేందుకు సీఎం జగన్ పక్కా ప్రణాళిక సిద్ధం చేశారు. అన్ని రాజకీయ పక్షాలు ఉభయగోదావరి జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో వైఎస్సా ర్‌సీపీ తమ దూకుడును మరింత పెంచింది. 25న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఏలూరు రానుండటం, టీడీపీ అధినేత చంద్రబాబు సైతం ఏలూరులో పర్యటించే అవకాశాలు ఉండటంతో ఆ పార్టీలకు చెక్ పెట్టేందుకు వైఎస్సార్‌సీపీ రంగంలోకి దిగింది. ఏలూరులో భారీ ఎత్తున సభను నిర్వహించి సత్తా చాటాలని వైఎస్సార్‌సీపీ నేతలు, శ్రేణులు ఉవ్విళ్లూ రుతున్నారు. సభను సక్సెస్ చేసి ప్రతిపక్షాలు కంటే పైచేయి సాధించేందుకు ముఖ్య నేతలంతా తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు.

వైఎస్ జగనే మరోసారి సీఎం

ఏలూరు టౌన్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టనున్నారని, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్, ఎంపీ మిథున్‌రెడ్డి అన్నా రు. ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నానితో కలిసి ఏలూరులోని పార్టీ జిల్లా కార్యాల యంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్చి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ ఉండవచ్చనీ, ఏప్రిల్ 16న మొదటి విడతలోనే ఏపీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంద న్నారు. ఇక చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా తమతోనే ఉన్నారనీ, ఆయనకు పార్టీలో సము చిత స్థానం ఉంటుందని చెప్పారు. చంద్రబాబు కుట్రలు చేసినా తమ పార్టీ నేతలు ఎవరూ ఉచ్చులో పడే పరిస్థితి లేదన్నారు.

చంద్రబాబువి మోసపూరిత వాగ్దానాలు

ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ 2014లో చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారనీ, ప్రజలు తీవ్ర ఇబ్బందులు, అవమానాలు, దోపిడీ, భయ భ్రాంతులకు గురయ్యారని, రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోకి నెట్టేశారని విమర్శించారు. 2019లో సీఎంగా జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఆర్థిక పరిస్థితులను గాడిలో పెడుతూ వచ్చారనీ, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సం క్షేమాన్ని అందించిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు. దేశంలోనే ఏపీలో కరోనా వల్ల మరణాల సంఖ్య తక్కువగా ఉన్నది నిజం కాదా అని ప్రశ్నిం చారు. రాష్ట్రంలో అధికారం కోసం దుష్టశక్తులన్నీ ఏకమై సీఎం జగనన్నపై కుట్రలు, కుటిల రాజకీ యాలకు తెరతీస్తున్నాయనీ, వారి మోసపూరిత మాటలు, వాగ్దాలను ప్రజలు నమ్మవద్దని పిలుపు నిచ్చారు. సమావేశంలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఏలూరు ఎంపీ సమన్వయకర్త కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, చింతలపూడి సమన్వ యకర్త కంభం విజయరాజు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాలపద్మ, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు ఉన్నారు.

సన్నాహక సభకు భారీ ఏర్పాట్లు

ఏలూరులో సన్నాహక సభకు భారీ ఏర్పాట్లు చేస్తు న్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 15 ని యోజకవర్గాలు, ఉమ్మడి తూర్పుగోదావరిలోని 19 నియోజకవర్గాలు, కృష్ణా జిల్లాలోని 16 నియోజకవ ర్గాల పరిధిలో భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏలూరులో లక్ష మంది కూ ర్చొనేలా సభా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. రెం డు రోజుల్లో సభా స్థలాన్ని ప్రకటించేందుకు నాయ కులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల మధ్యకు వెళ్తున్నారు. అలాగే చింతలపూడి, పోలవ రం, పాలకొల్లు సమన్వయకర్తలు కంభం విజయ రాజు, తెల్లం రాజ్యలక్ష్మి, గుడాల గోపి నియోజకవ ర్గాల్లో పర్యటిస్తూ ప్రజల మధ్య ఉంటున్నారు.

చురుగ్గా కులగణన

- 51 శాతం సర్వే పూర్తి
- 535 సచివాలయాల పరిధిలో 9,654 క్లస్టర్లుగా విభజన
- 3,25,833 కుటుంబాల వివరాల సేకరణ
- 28 వరకు ఇంటింటా సర్వే
- 72 శాతంతో ఇరగవరం ముందంజ



భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో కులగణన సర్వే చేస్తున్న సిబ్బంది

సాక్షి, భీమవరం/భీమవరం (ప్రకాశంచౌక్) : ప్రభుత్వం చేపట్టిన చారిత్రాత్మక కులగణన సర్వే జిల్లాలో జోరుగా సాగుతోంది. 535 సచివాలయా లను 9,654 క్లస్టర్లుగా విభజించి డోర్ టూ డోర్ సర్వే నిర్వహిస్తున్నారు. ఇంటింటా సర్వేకు ఈ నెల 28 వరకు గడువు ఉండగా బుధవారం నాటికి 51 శాతం సర్వే పూర్తయ్యింది. వందేళ్ల తర్వాత కుల గణన కార్యక్రమం ఈనెల 9 నుంచి ప్రారంభిం చారు. 726 కులాలకు సంబంధించి కులగణన చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఏపీ గుర్తింపు పొందింది.

ఇంటింటా సర్వే

జిల్లాలో మొత్తం 6,44,896 కుటుంబాలకు గాను 18,01,616 సభ్యులు ఉన్నారు. వీరిలో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాల్లో ఎంత మం ది ఏఏ ఉపకులాల జనాభా ఉన్నారు, వారి స్థితి గతులు తెలుసుకునేందుకు రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, ప్లానింగ్ తదితర శాఖల నుంచి 7,051 ఎన్యుమేటర్లు, 1,107 మంది సూపర్‌వైజర్లు ఇం టింటికి వెళ్లి సర్వేలో పాల్గొంటున్నారు. ఇప్పటివ రకు జిల్లాలో 3,25,833 కుటుంబాలకు సంబంధిం చి 7,64,521 సభ్యుల సర్వే పూర్తి చేశారు. కుటుం బాలకు సంబంధించి 51 శాతం సర్వే పూర్తయ్యిం ది. కలెక్టర్ పి.ప్రశాంతి ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన అధికా రులు సర్వేను పర్యవేక్షిస్తారు. 72 శాతం సర్వే పూర్తి చేయడం ద్వారా ఇరగవరం మండలం ముందజం లో ఉండగా పాలకోడేరు మండలం 30.78 శాతం తో వెనుకంజలో ఉంది. ఇంటింటా సర్వే అనం తరం ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు మిగిలి పోయిన వారి వివరాలు సేకరిస్తారు. ఫిబ్రవరి 15న సమాచారాన్ని ప్రభుత్వానికి నివేదిస్తారు.

పారదర్శకంగా సర్వే

జిల్లాలో కులగణన సర్వే పారదర్శకంగా జరు గుతోంది. నిర్ణీత గడువునాటికి సర్వే పూర్తిచేసేం దుకు చర్యలు తీసుకున్నాం. సర్వేలో సేకరిం చిన వివరాలు పూర్తి గోప్యంగా, భద్రంగా ఉం టాయి. బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల వారి మేలుకు సర్వే దోహదపడుతుంది.

– కె.శ్రీనివాసరావు, నోడల్ అధికారి, కులగణన సర్వే

జిల్లాలో కులగణన సర్వే

మండలం	సచివాలయాలు	కుటుంబాలు	సర్వే పూర్తి
పాలకోడేరు	18	24,963	7,683
పెనుగొండ	20	24,426	8,031
భీమవరం రూరల్	23	30,508	10,468
కాళ్ల	21	24,506	9,521
భీమవరం అర్బన్	41	45,541	17,761
నర్సాపురం అర్బన్	24	27,578	11,094
ఆచంట	15	20,433	8,250
మొగల్తూరు	20	26,473	10,974
ఆకివీడు	17	25,280	11,425
ఉండి	21	23,778	11,733
వీరవాసరం	20	22,450	11,267
తాడేపల్లిగూడెం రూరల్	27	32,155	16,221
అత్తిలి	20	24,476	12,754
పాలకొల్లు అర్బన్	22	24,521	12,938
తణుకు రూరల్	14	21,497	11,453
నర్సాపురం రూరల్	15	19,001	10,144
తాడేపల్లిగూడెం అర్బన్	35	34,670	18,710
పెనుమంట్ర	19	21,261	11,893
పెంటపాడు	20	25,733	14,873
పోడూరు	18	22,446	13,736
గణపవవరం	20	23,024	15,030
తణుకు అర్బన్	27	30,380	20,596
యలమంచిలి	23	24,880	17,170
పాలకొల్లు రూరల్	14	21,282	15,079
ఇరగవరం	21	23,634	17,029

'ఆడుదాం ఆంధ్ర'తో క్రీడా విప్లవం

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఓ క్రీడా విప్లవమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని వైఎన్ కళాశాలలో నర సాపురం నియోజకవర్గ స్థాయి పోటీలను ఆర్డీఓ ఎం.అత్యుత్ అంబరీష్‌తో కలిసి ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెం దాలని పరితపిస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను గ్రామ, వార్డు, మండల స్థాయిల్లో విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ స్థాయి పోటీలు తర్వాత జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆడుదాం ఆంధ్రకు ప్రభుత్వం రూ.55 కోట్లు ఖర్చు చేస్తుందని, విజేతలకు రూ.12 కోట్లను బహుమతులుగా అందించనుందన్నారు. ఆర్డీఓ ఎం.అత్యుత్ అంబరీష్ మాట్లాడుతూ యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. ముందుగా చీఫ్‌విప్ ముదునూరి రిబ్బన్ కట్ చేసి పోటీలు ప్రారంభిం చారు. ముదునూరితో పాటు, ఆర్డీఓ అత్యుత్ అం బరీష్, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు క్రికెట్, వాలీ బాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ తహసీల్దార్ ఎస్‌కే ఫాజిల్, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కౌన్సిలర్లు వైకేఎస్, సిర్రా కాం తమ్మ, కేసరి రాజు వైఎస్సార్ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, చదలవాడ మెర్లిన్, ఆబోతు అర్సన్ పాల్గొన్నారు.

'ఓపెన్' ప్రవేశాలకు 31 వరకు గడువు

భీమవరం: ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియెట్‌లో చేరడానికి తత్కాల్ ప్రవేశం ఈనెల 31 వరకు గడువు ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ తెలిపారు. భీమవరం పీఎస్ ఎం గరల్స్ హైస్కూల్‌లో బుధవారం ఏఐ సెంటర్స్ కో–ఆర్డినేటర్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఏఐ సెంటర్స్ ద్వారా ప్రవేశాలు పొందవచ్చని, కో–ఆర్డినేటర్లు తప్పనిసరిగా తరగతులు నిర్వహించాలన్నారు.

'ఆసరా' హామీ నెరవేర్చిన సీఎం జగన్

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు





ఇరగవరంలో మహిళలకు ఆసరా చెక్కు అందిస్తున్న మంత్రి కారుమూరి, కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు

ఇరగవరం: చెప్పాడంటే చేసే వ్యక్తి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని, ఆయన ఇచ్చిన మాట ప్ర కారం డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకం పేరుతో రుణమాఫీ చేశారని పౌరస రఫరాల, వినియోగదారుల వ్యవహా రాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో వైఎస్సార్ ఆసరా నాలుగో వి డత చెక్కును లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు డ్వాక్రా రుణమాఫీ చేస్తానని ఏలూరులో పాదయాత్ర సందర్భంగా సీఎం జగన్ హామీ ఇచ్చారని, ఈ మేరకు మాట రూ.25,571 కోట్లను మహిళలకు అందజేశా రన్నారు. తణుకు నియోజకవర్గంలో రూ.178.98 కోట్ల లబ్ధి చేకూర్చగా ఇరగవ రం మండలంలో 1,327 డ్వాక్రా సంఘాల కు రూ.57 కోట్ల మాఫీ చేశారన్నారు. అలాగే పేద పిల్లల చదువుల కోసం పథకాలు అమ లుచేస్తున్నారని, డిజిటల్ తరగతులు సమ కూర్చారన్నారు. పేదల పిల్లల సర్వతోము ఖాభివృద్ధికి పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నార న్నారు. తణుకు నియోజకవర్గంలో విద్యార్థు లకు 3,660 ట్యాబ్‌లు మంజూరయ్యాయ న్నారు. సీఎం జగన్‌ను మరలా గెలిపించుకో వాలని కోరారు.

షర్మిలపై మండిపాటు

రాష్ట్రానికి సీఎం జగన్ ఏంచేశారని షర్మిల ప్రశ్నిస్తున్నారని, రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలతో పేదరికం 12 శాతం నుంచి 6 శాతానికి తగ్గిందని మంత్రి కారుమూరి అ న్నారు. గతంలో చంద్రబాబు హయాంలో వి ద్యలో రాష్ట్రం 15వ స్థానంలో ఉండగా నేడు మొదటి స్థానానికి వచ్చిందన్నారు. ఇప్పటికే ఓ వ్యక్తి ప్యాకేజీ తీసుకుని ప్యాకేజీ స్టార్‌గా ఉన్నారని, మరలా మీరు కూడా అలాగే మా ట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అనంత రం సీఎం జగన్ చిత్రపటానికి లబ్ధిదారుల తో కలిసి క్షీరాభిషేకం చేశారు. వి ద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు. కార్యక్రమంలో శెట్టి బలిజ, సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ లు గుబ్బల తమ్మయ్య, పెండ్ర వీరన్న, జె డ్పీటీసీ పంపన అంజిబాబు, డీసీఎంఎస్ డై రెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీపీ కొప్పిశె ట్టి అలివేలు మంగతాయారు, పార్టీ మండ ల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, స ర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, సొసైటీల అధ్య క్షులు మల్లిరెడ్డి నాగార్జున, చవ్వాకుల శ్రీని వాస్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వీర వల్లి ఫణీంద్ర, మహిళ అధ్యక్షురాలు మెట్ల కిణ్మయి, అత్తిలి ఏఎంసీ వైస్ చైర్మెన్ మామి డిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

గణతంత్ర వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ ప్రశాంతి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖాధికారులు సమన్వయంతో పనిచేసి విజ యవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో రిపబ్లిక్ డే వేడుకలపై అధికారులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు. భీమవరం కలెక్ట రేట్ పక్కన ఉన్న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహిస్తామని, ఆర్డీఓను పర్యవేక్షణ అధికారిగా నియమించామన్నారు. బం దోబస్తు, జెండా వందనం, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, వేదిక అలంకరణ, సీటింగ్, పారి శుద్ధ్యం, తాగునీటి ఏర్పాట్లను మున్సిపల్ కమి షనర్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను డీఈఓలు చూపడాలన్నారు. ప్రథమ చికిత్స కేంద్రం, అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డీఎం హెచ్ఓ ఏర్పాట్లు చే యాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథ కాలపై స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాల న్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారా యణరెడ్డి, ఆర్డీఓ కె.శ్రీనివాసులురాజు, తహ సీల్దార్ వై.రవికుమార్ పాల్గొన్నారు.

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

భీమవరం(ప్రకాశం చౌక్) : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం నిర్వహించను న్నట్టు, ఈ మేరకు ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వ హణ, స్వీప్ యాక్టివిటీస్‌పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో..

ఎన్నికలకు సంబంధించిన సీజర్స్‌పై ప్రత్యేక దృష్టి సాధించాలని వివిధ శాఖల ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులను కలెక్టర్ పి.ప్రశాంతి ఆదే శించారు. ఎన్నికల సీజర్స్ సంబంధించి ఎన్‌ఫో ర్స్‌మెంట్ అధికారులతో సమావేశమై శాఖల వారీగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విధివిధానాలను ఆ మె సమీక్షించారు. సీజర్స్‌ను పక్కాగా నియం త్రించేందుకు ఈసీఐ ఎలెక్షన్స్ సీజర్స్ మేనేజ్ మెంట్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువ చ్చిందన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు వేగిరపర్చాలి

భీమవరం : జిల్లావ్యాప్తంగా మనబడి నాడు–నేడు కింద పాఠశాలల్లో ఇంకా పూర్తికాని మరు గుదొడ్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నివేదిక అందజేయాలని కలెక్టర్ ప్రశాంతి ఇం జనీరింగ్ అధికారులను ఆదేశించారు. మనబడి నాడు–నేడు పనులపై ఆమె సమీక్షించారు. మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటి పనులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలన్నారు. అదనపు తరగతి గదులు నిర్మించిన పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

జేఈఈ మెయిన్స్ ప్రారంభం



హాల్‌టికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : దేశంలో ప్రతిష్టాత్మక మైన ఎన్ఐటీ, ట్రిపుల్ఐటీ కళాశాలల్లో ఇంజనీ రింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జేఈఈ) మెయి న్స్–1 పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రా రంభమయ్యాయి. ఏలూరులోని మూడు కేం ద్రాల్లో తొలిరోజు మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 306 మంది హాజరయ్యారు. స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ స్కూల్‌లో పరీక్షకు 180 మం దికి 137 మంది, ఏలూరు ఇంజనీరింగ్ కళాశా లలో 100 మందికి 93 మంది, సీఆర్ఆర్ ఇంజ నీరింగ్ కళాశాలలో 85 మందికి 76 మంది హాజరయ్యారు. పరీక్షలను కో– ఆర్డినేటర్ పి.సాయికుమారి శంకర్ పర్యవేక్షించారు.

ఎన్ఎంఎంఎస్‌కు నమోదు చేసుకోవాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): గతేడాది ఫిబ్రవరిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికై న విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని డీఈఓ పి.శ్యామ్‌సుందర్ ఓ ప్రకటనలో తెలి పారు. ఈనెల 31లోపు విద్యార్థుల పేరు, పు ట్టిన తేదీ, విద్యార్థి తండ్రి పేరు మెరిట్ కార్డ్‌పై ముద్రించిన విధాంగా ఉండేలా వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆధార్ మిస్‌మ్యాచ్ వివరాలను ఈనెల 27లోపు సమ ర్పించాలని,దరఖాస్తును సంబంధిత పాఠశాల నోడల్ అధికారి స్థాయిలో ఫిబ్రవరి 15లోపు పరిశీలించి ధ్రువీకరించాలని తెలిపారు.

క్లుప్తంగా

గవర్నర్‌ను కలిసిన ఉద్యాన వర్సిటీ వీసీ


గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను కలిసిన ఉద్యాన వర్సిటీ వీసీ టి.జానకీరామ్

తాడేపల్లిగూడెం: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను రాజ్‌భవన్‌లో ఉద్యాన వర్సిటీ వీసీ టి.జానకీరామ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరంలో ఉద్యాన విశ్వవిద్యాలయం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వీసీ గవర్నర్‌కు వివరించారు. వర్సిటీ సాధించిన పురోగతిని తెలియజేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు, విస్తరణ సంచాలకులు ఇ.కరుణశ్రీ తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా డ్రైవర్స్ డే

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయం వద్ద డ్రైవర్స్ డే ఉత్సాహంగా జరిగింది. బుధవారం ఆర్టీసీ డ్రైవర్లకు, అద్దె బస్సుల డ్రైవర్లకు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.వీరయ్య, డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణమూర్తి, కమర్షియల్ మేనేజర్ జీఎల్‌పీ సుబ్బారావు, గ్యారేజీ సిబ్బంది, ప్రయాణికులు శుభాకాంక్షలు తెలిపారు. డ్రైవర్లకు పువ్వులు, పెన్నులు, చాక్లెట్స్ అందజేశారు. నిత్యం ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో, పాదచారులు, వాహనదారుల భద్రతే లక్ష్యంగా విధులను నిర్వహిస్తున్న డ్రైవర్లకు అభినందనలు చెప్పారు. సిస్టెంట్ మేనేజర్ సుధారాణి, సూపర్‌వైజర్లు సురేష్ బాబు, రమణా, చిట్టిబాబు పాల్గొన్నారు.

పోలవరంలో మరోసారి గెలుపు సాధిద్దాం

- వైఎస్సార్ సీపీ ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి పిలుపు
- కొయ్యలగూడెంలో పోలవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం


ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను శ్రేణులకు పరిచయం చేస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి


కొయ్యలగూడెంలో పార్టీ సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కొయ్యలగూడెం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి అనివార్య కారణాల వల్ల పార్టీకి దూరంగా ఉంటున్న పాత కాపులతో మమేకమై పోలవరం నియోజకవర్గంలో మరోమారు వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని ఉభయగోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ ఎంపీ మిథున్‌రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. కొయ్యలగూడెం సురేష్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అధ్యక్షతన నిర్వహించిన పోలవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశానికి మిథున్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరోనా విపత్కర పరిస్థితుల వలన పోలవరం నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధి ఇంకా మిగిలి ఉందన్నారు. అదేవిధంగా బాలరాజు అనారోగ్య కారణాలతో ఇచ్చిన హామీలు అమలు చేయడానికే ఆయన సతీమణి తెల్లం రాజ్యలక్ష్మిని పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా, అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్‌ను ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం వైఎస్ జగన్ ఎన్నికల బరిలో నిలిపారన్నారు. ఇద్దరినీ గెలిపించుకునే బాధ్యత శ్రేణులపై ఉందని, పోలవరం కోటలో జెండా ఎగురవేసే పార్టీని రాష్ట్రంలో అధికారం చేపడుతుందనే నానుడి నిజం చేసి తీరాలన్నారు.

అభ్యర్థుల ఎంపికపై సర్వత్రా హర్షం: ఎంపీ కోటగిరి శ్రీధర్



వైఎస్సార్‌సీపీ ఏలూరు పార్లమెంట్, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులుగా కారుమూరి సునీల్, తెల్లం రాజ్యలక్ష్మిల పేర్లు ప్రకటనపై సర్వత్ర పార్టీ శ్రేణులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. నీతికి మారుపేరుగా నిలిచిన కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ ఎంపికతో యువతలో నూతనోత్సాహం ఉప్పొంగుతోందన్నారు. పార్టీ కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో తన సేవలు వినియోగిస్తానని, ఏలూరు నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ స్థానాలు వైఎస్సార్ సీపీ కై వసం చేసుకునేలా కృషి చేస్తానని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

రాజమ్మను ఆశీర్వదించండి: ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



×నా రాజమ్మను జేజమ్మగా మీ వద్దకు పంపుతున్నా ఆశీర్వదించండి× అంటూ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తన సతీమణి రాజ్యలక్ష్మిని ఉద్దేశిస్తూ వైఎస్సార్ సీపీ శ్రేణులను కోరారు. ఉద్దేశపూర్వకంగా తాను ఎవరికి హాని తలపెట్టలేదని, తన రాజకీయ ప్రయాణంలో తెలియకుండా ఎవరినైనా దూరం చేసుకుని ఉంటే ఆలోటును తన సతీమణి రాజ్యలక్ష్మి భర్తీ చేస్తుందనే నమ్మకం ఉందన్నారు. అనారోగ్య కారణాల వల్ల తాను ఇచ్చిన హామీలు నిలిచిపోయాయని వాటిని అమలు చేసేందుకు తన భార్య రాజ్యలక్ష్మి కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆడపడుచుగా ఆమెను ఆశీర్వదించి గెలిపించాలని బాలరాజు కోరారు.

మీ అన్న అజాతశత్రువు: పోలవరం అసెంబ్లీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి



'మీ అన్న తెల్లం బాలరాజు మనస్తత్వ రీత్యా అజాతశత్రువు, కొన్నిసార్లు ఆయనను మనం అపార్థం చేసుకున్న సందర్భాలు ఉన్నాయి' అని పోలవరం అసెంబ్లీ అభ్యర్థిని తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. ఎవరిని నొప్పించని స్వభావం ఆయనకు కొన్ని చిక్కులు తీసుకువచ్చిందన్నారు. తాను మాత్రం కార్యకర్తల మాటకు, వారి అభివృద్ధిబాటకు విలువనిస్తాన్నారు. వారి జోలికి ఎవరు వచ్చినా సహించేది లేదని, ప్రత్యర్థుల పాలిట తాను సీతక్క అవుతానని హెచ్చరించారు. జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఒక్కటే శరణ్యం అని పేర్కొన్నారు.

జగనన్నకు కానుకగా ఇద్దాం: ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని



పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభంజనం నిలువరించడం ఎవరితరం కాదు అని, మరోమారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించి ముఖ్యమంత్రి జగనన్నకు కానుకగా ఇద్దాం అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని అన్నారు. జగనన్నను నేరుగా ఎదుర్కొనే సత్తా లేక మహానేత కుటుంబీకులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలు నీచమైన చర్యలకు తెరలేపాయన్నారు. ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకి మాత్రమే ఉందని ఇది ప్రజలే చెబుతున్న మాట అన్నారు. రాక్షస ప్రభుత్వాలు మళ్లీ ఏర్పడితే జగనన్న సచివాలయాలు మళ్లీ జన్మభూమి కమిటీలకు నిలయంగా మారి ప్రజలను దోపిడీ చేసే ప్రమాదం ఉందని నాని హెచ్చరించారు.

పోలవరంతో ఆత్మీయ బంధం ఉంది: ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్



పోలవరం నియోజకవర్గంతో తనకు ఆత్మీయ బంధం ఉందని ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కారుమూరి సునీల్ అన్నారు. తన తండ్రి నాగేశ్వరరావు జెడ్పీ చైర్మన్‌గా చేసిన సమయంలో ఈ ప్రాంతంలో ఆయన వెంట ఉండి అవగాహన పెంచుకున్నానని, ముఖ్యంగా గిరిజనులతో మమేకమైన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. గిరిజన యువతకు మార్గదర్శకంగా వ్యవహరిస్తానని సునీల్ పేర్కొన్నారు.

జగన్ పాలనలో మహిళలకు పెరిగిన గౌరవం

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి
- వైఎస్ విమలరెడ్డి, పాస్టర్లకు ఘన సత్కారం



తణుకులో వైఎస్ విమలరెడ్డి, పాస్టర్‌ను సత్కరిస్తున్న మంత్రి కారుమూరి, చిత్రంలో జాన్‌వెస్లీ

తణుకు అర్బన్: ఆంధ్రప్రదేశ్‌లో మహిళల గౌరవాన్ని పెంచిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చరిత్రలో నిలుస్తారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో బుధవారం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాపురస్కారాలు, సేవకుల సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మీ ఇంట్లో మంచి జరిగిందంటేనే నాకు ఓటు వేయండి అని చెప్పే దమ్మున్న ఒకే ఒక్క నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. క్రైస్తవులపై ఉన్న అభిమానంతోనే తణుకు నియోజకవర్గంలోని మునిసిపాలిటీతోపాటు అన్ని మండలాల్లోనూ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్స్ కేటాయించామని చెప్పారు. శ్మశాన వాటికలకు స్థల సమస్య ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిందని దీనిపై ప్రత్యేక కార్యాచరణ చేస్తున్నారన్నారు.

క్రైస్తవులంతా దేవుడి చిత్తంతో మెలగాలి

క్రైస్తవులంతా దేవుడి చిత్తంతో మెలిగి ఇరుగు పొరుగు మనసులను గెలవాలని, దేవుడి చిత్తాన్ని జగన్ పాటిస్తున్నాడు కాబట్టే ప్రజలంతా జగన్‌వైపే ఉన్నారని మహానేత వైఎస్సార్ సోదరి, అంతర్జాతీయ వర్తమానికులు డాక్టర్ వైఎస్ విమలరెడ్డి అన్నారు. దైవసేవకులుగా ఉండడం ఎంతో అదృష్టమని వారంతా ధన్యులని స్పష్టం చేశారు. దేవుడితో ఉన్న ఆనందాన్ని ఇతరులకు పంచాలనే సదుద్దేశంతోనే క్రైస్తవులందరికీ దేవుడి వాక్యాన్ని అందిస్తున్నానన్నారు. మానవ శరీరమే దేవుడి ఆలయమని, ఆ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.

దేవుడి వాక్యాన్ని నమ్మే వ్యక్తి సీఎం జగన్

పొరుగువారిని ప్రేమించమనే మంచి వచనం దేవుడి వాక్యమని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎప్పుడూ నాకు దేవుడు ఉన్నాడంటూ శత్రువులను సైతం ప్రేమించే గుణం ఆయనకు మాత్రమే ఉందని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ అన్నారు. క్రైస్తవులపై అత్యంత ప్రేమాభిమానాలు చూపే వ్యక్తి మంత్రి కారుమూరి అని, తణుకు నియోజకవర్గంలో ఆయనకు క్రైస్తవులంతా అండగా నిలవాల్సిన రోజు వచ్చిందన్నారు. అన్ని మతాలు, కులాలను క్రైస్తవులంతా గౌరవించుకుంటూ వారు కూడా గౌరవింపబడాలని కోరారు. ఇంటి బిడ్డగా సీఎం వైఎస్ జగన్‌ను కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి డాక్టర్ వైఎస్ విమలరెడ్డితోపాటు తణుకు నియోజకవర్గంలోని పాస్టర్లందరినీ ఘనంగా సత్కరించారు. టీసీవై కన్వీనర్ మురాల సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, క్రిస్టియన్ అఫైర్స్, ఆంధ్రప్రదేశ్ మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ సలహాదారు మద్దు బాలస్వామి, వైఎస్సార్ సీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు గెడ్డం జ్యోతి ఆనంద్, ఎన్‌సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒ.మనోజ్‌బాబ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, క్రైస్తవ సంఘాల నాయకులు, నియోజకవర్గం నుంచి వచ్చిన పాస్టర్లు పాల్గొన్నారు.

8 మంది చిన్నారులకు అస్వస్థత




జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

జంగారెడ్డిగూడెం/నల్లజర్ల: నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలో నేపాళం చెట్టు కాయలను తిని వలస కుటుంబాలకు చెందిన ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా పిల్లుట్ల గ్రామానికి చెందిన బంటా మేస్త్రి రత్నం ద్వారా సమీపంలోని వివిధ గ్రామాల నుంచి 11 కుటుంబాలు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి వలస వచ్చారు. గ్రామానికి చెందిన రైతు అమ్మిరాజు పొలంలో మకాం ఉంటూ పొలం పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం వారి పిల్లలను మకాం వద్దే ఉంచి పనులకు వెళ్లారు. మధ్యాహ్నం భోజనం చేసేందుకు మకాం వద్దకు వచ్చిన వారికి వారి పిల్లలు ఆనంద్‌బాబు, ప్రసన్న, ప్రశాంతి, చిన్ని, భవ్య, స్వీటీ, అభిరాం, రిషికుమార్ వాంతులు చేసుకుంటూ కనిపించారు. చిన్నారులను ప్రశ్నించగా, వారు తిన్న కాయలను చూపించారు. తల్లిదండ్రులు వాటిని నేపాళం కాయలుగా గుర్తించి వెంటనే చిన్నారులను పోతవరం పీహెచ్‌సీకి తీసుకు వెళ్లారు. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

చెరువులో పడి వ్యక్తి మృతి


వెంకట రాజు మృతదేహం

కాళ్ల: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొవ్వూరుకు చెందిన వడ్లమూడి వెంకటరాజు (37) వివాహం కాక మద్యానికి బానిసయ్యాడు. ఈ తరుణంలో కొన్నిరోజుల క్రితం కొవ్వూరు నుంచి బయటకు వచ్చిన వెంకటరాజు జువ్వలపాలెం వచ్చి మద్యం అతిగా తాగి గ్రామంలో తుమ్మగుంట సత్యనారాయణకు చెందిన ఆక్వా చెరువులో ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి గంగరాజు ఫిర్యాదు మేరకు ఎస్సై వీరభద్రరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏసీబీ వలలో ఏఎస్సై, రైటర్


ఏసీబీ అదుపులో ఉన్న రూరల్ ఏఎస్సై, హెచ్‌సీ

ఏలూరు టౌన్: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ యాక్ట్‌లో కేసులో ఓ నిందితుడికి సహకరించేందుకు ఏలూరు రూరల్ హెచ్‌సీ (రైటర్), ఏఎస్సై లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు చిక్కారు. ఏలూరు ఏసీబీ డీఎస్పీ టీవీజీ ప్రతాప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు రూరల్ మండలం ప్రత్తికోళ్లలంక గ్రామానికి చెందిన రామ్‌కుమార్ అక్రమంగా మద్యం కలిగి ఉన్నాడనే కారణంగా అతనిపై ఏలూరు రూరల్ పోలీసులు 34(ఎ) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి అరెస్టు చేయకుండా ఉండేందుకు, 41(ఎ) నోటీసు ఇచ్చేందుకు రామ్‌కుమార్ నుంచి రూ. 8 వేలు లంచాన్ని రూరల్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ డీవీ రమణ డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు రామ్‌కుమార్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ ఆధ్వర్యంలో సీఐలు నాగేంద్రప్రసాద్, భాస్కర్, సిబ్బంది పక్కాగా స్కెచ్ వేసి బుధవారం రాత్రి హెడ్‌కానిస్టేబుల్ రమణ లంచం సొమ్ము తీసుకునేందుకు స్టేషన్‌లో కాకుండా ఎదురుగా ఉన్న తహసీల్దార్ కార్యాలయం సమీపంలో వేచి ఉండగా బాధితుడు రామ్‌కుమార్ అక్కడకు వెళ్లి హెచ్‌సీ రమణకు సొమ్ము ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇదే కేసుకు సంబంధించి ఈ నెల 22న బాధితుడిని కేసులో తప్పించేందుకు సహాయం చేస్తానంటూ ఏఎస్సై కట్టా వెంకటేశ్వరరావు రూ.వెయ్యి ఫోన్‌పే ద్వారా వేయించుకున్నారు. దీంతో హెడ్‌కానిస్టేబుల్ రమణ, ఏఎస్సై వెంకటేశ్వరరావుపై కేసు నమోదు చేసి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.

క్లుప్తంగా

మంత్రి వనితను కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు



హోంమంత్రి తానేటి వనితను కలిసిన గోపాలపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు

తాడేపల్లిగూడెం: రాష్ట్రహోం శాఖా మంత్రి తానేటి వనితను గోపాలపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం కలిశారు. తాడేపల్లిగూడెంలోని మంత్రి నివాసానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులతో పాటు, నియోజకవర్గ ముఖ్యనాయకులు తదితరులు తరలి వచ్చారు. గోపాలపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా వనితను ప్రకటించిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా ,సంఘీభావం తెలుపడానికి పార్టీ శ్రేణులు కదలివచ్చి అభినందనలు తెలియజేశారు.

మార్చి 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్



డి.సత్యవతి

తణుకు అర్బన్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చినెల 9వ తేదీన తణుకు జిల్లా కోర్టుల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తణుకు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ వేదికగా అన్ని సివిల్ కేసుల తోపాటు రాజీకాదగ్గ క్రిమినల్, మోటారు ప్రమాద బీమా, ప్రీలిటిగేషన్ కేసులు కక్షిదారులు రాజీమార్గం అనుసరించి పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ సదవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని న్యాయమూర్తి కోరారు.

కులగణన 50 శాతం పూర్తి



జగన్నాథపురం-2 సచివాలయ పరిధిలో కుల గణన సర్వే దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని 27 సచివాలయాల పరిధిలో 522 క్లస్టర్ల పరిధికి గాను 501 క్లస్టర్లలో కులగణన శరవేగంగా జరుగుతుందని ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్, ప్రతి ఇంటిలోని గృహస్తుడు ఈ సర్వేలో ఉంటారన్నారు. ఈ నెల 28వ తేది నాటికి పూర్తి చేస్తామన్నారు.

ఉపాధి హామీ పథకం పనులను వినియోగించుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: గ్రామాల్లోని రైతు కూలీలు ఉపాధి హామీ పథకం పనులను వినియోగించుకోవాలని తాడేపల్లిగూడెం సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న అన్నారు. బుధవారం మండలంలోని ఎల్.అగ్రహారం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ నేపథ్యంలో గ్రామాల్లో ఉపాధి కొరవడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు పనులు కల్పిస్తుందన్నారు. కుంచనపల్లి గ్రామంలోనూ ఉపాధి హామీ పథకం పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కొత్తపల్లి ప్రసాద్, టీపీ థామస్, కూలీలు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత లక్ష్యంతో చదవాలి

తణుకు టౌన్: బాలికలు ఉన్నత చదువులతో మంచి భవిష్యత్ లక్ష్యాలను కలిగి ఉండాలని పలువురు ఆకాంక్షించారు. బుధవారం తణుకు రూరల్ మండలం తేతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలను చదివించండి అనే (బేటీ పడావో, బేటీ బచావో) కార్యక్రమంలో హెచ్ఎం కేవీ రంగయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వైద్య ఆరోగ్య సిబ్బంది యం చంద్రకళ, కె పుల్లారెడ్డి, పీ గంగాభవానీ, బీఎం గోపాలరెడ్డి, కేఎస్‌వీ ప్రకాశరావు, జే బుచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు అత్తిలిలో ఆసరా చెక్కుల పంపిణీ

అత్తిలి: నేడు అత్తిలి గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ చెప్పారు. గురువారం ఉదయం అత్తిలి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా వైఎస్సార్ ఆసరా నగదు విడుదల చేస్తారని తెలిపారు. అనంతరం సంత మార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా విగ్రహాలను మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆవిష్కరిస్తారని, పార్టీనాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పైబోయిన కోరారు.

గురుతర బాధ్యత.. గోరుముద్ద

- మధ్యాహ్న భోజనానికి పెరుగుతున్న ఆదరణ
- పౌష్టికాహారంతోనే విద్యార్థుల్లో పెరుగుతున్న ఐరన్
- నాలుగేళ్లు పూర్తయిన మహత్తర పథకం



పెంటపాడు ప్రభుత్వ బేసిక్‌స్కూల్లో మధ్యాహ్న భోజనం రుచి చూస్తున్న ఎంఈవో టీవీ రామకృష్ణ

పెంటపాడు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోషణవిలువలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్నారు. బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే ఆశయంతో వారి చదువు వారి తల్లిదండ్రులకు భారం కాకూడదనే అమ్మఒడి, జగనన్న విద్యాకానుక అందజేస్తున్నారు. దీనికి తోడు పిల్లలను ఆకర్షించే విధంగా నాడు– నేడుతో పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దారు. 2020 జనవరి 21న గోరుముద్ద పథకాన్ని ప్రారంభించి ప్రత్యేక మోనూ రూపొందించారు. ప్రతి సోమవారం కూరగాయల పలావ్, గుడ్డు కూర, వేరుసెనగ చిక్కీ, మంగళవారం పులిహోర, పచ్చడి, ఉడికించిన గుడ్డు, బుధవారం కూరగాయల భోజనం, బంగాళదుంప కుర్మ, ఉడికించిన గుడ్డు, వేరుసెనగ చిక్కీ, గురువారం సాంబారు, ఉడికించిన గుడ్డు, శుక్రవారం ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, వేరుసెనగ చిక్కీ, శనివారం ఆకుకూర పప్పు, తిరిపొంగలి ఇందులో పొందుపరిచారు. అలాగే మంగళవారం, గురువారం, శనివారం రాగిజావ అందజేస్తున్నారు. దీంతో 95 శాతం విద్యార్థులు గోరుముద్దను ఇష్టంగా తింటున్నారు. మండల పరిధిలో 55 ప్రాథమిక, నాలుగు ప్రాథమికోన్నత, 16 ఉన్నత పాఠశాలలు ఉండగా 9,773 మంది విద్యార్థులు ఉన్నారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. 62 పాఠశాలల్లో స్వయం ఉపాధి గ్రూపులు భోజనం తయారు చేస్తున్నారు. మిగిలిన 13 పాఠశాలలకు అల్లూరి సీతారామరాజు ట్రస్టు ద్వారా మధ్యాహ్న భోజనం సరఫరా అందుతోంది. ప్రతి పాఠశాలలో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసి స్వచ్ఛనీటిని అందజేస్తున్నారు. వీటి పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఇద్దరు మండల విద్యాశాఖాధికారులను నియమించడంతో పనిభారం తగ్గింది.

పిల్లల్లో ఐరన్ శాతం పెరిగింది



భోజనంలో లోపం ఉంటే ఫిర్యాదు స్వీకరించేలా ఒక ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశాం. పోషకవిలువలతో కూడిన భోజనం తీసుకోవడం వల్ల విద్యార్థుల్లో ఐరన్‌శాతం పెరిగినట్లు ఆరోగ్యసురక్ష పరీక్షలలో గుర్తించాం. – ఎంఈవో ఎం. శ్రీనివాస్

తరచూ పర్యవేక్షణ



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తరచూ తనిఖీలు చేస్తున్నాం. మండలానికి ఇద్దరు ఎంఈవోలు ఉండటంతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడానికి అవకాశం ఏర్పడింది. – సీహెచ్ బాలాజీ, ఎంపీడీవో పెంటపాడు

ఎంతో రుచిగా భోజనం



మధ్యాహ్న భోజనం ఎంతో రుచిగా ఉంది. నిత్యం ఒక మోనూ ప్రకారం భోజనం అందించడంతో ఆశక్తి పెరిగింది. స్నేహితులతో కలిసి భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. – బొబ్బిలి యామినీ భవాని విద్యార్థిని,జట్లపాలెం

విద్యుత్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



తణుకులో విజ్ఞప్తులు స్వీకరిస్తున్న సత్యనారాయణ

తణుకు: విద్యుత్ చట్టాలు, సమస్యలపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల ఫోరం చైర్మన్, రిటైర్డ్ న్యాయమూర్తి బి.సత్యనారాయణ అన్నారు. తణుకు ఈపీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. ఏ సమస్య ఉన్నప్పటికీ సమీపంలోని విద్యుత్ శాఖ కార్యాలయం లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 1912 ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అంతకుముందు తణుకులోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సాంకేతిక సమస్యలపై బి.జనార్ధనరావు, ఆర్థిక సంబంధ వ్యవహారాల పరిష్కారానికి డాక్టర్ ఆర్.సురేంద్రకుమార్ మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వినియోగదారులు వచ్చి విజ్ఞప్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఈఈ ఎం.జాన్సీ, తాడేపల్లిగూడెం డీఈ ఎస్.వెంకటేశ్వరరావు, తణుకు ఏడీఈ సీహెచ్ రామకృష్ణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వై.రాజేంద్రబాబు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ గుర్తించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

- మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు
- ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ క్రీడల్లో విజేతలకు బహుమతుల అందజేత



తణుకులో క్రీడాపోటీల్లో విజేతలతో మంత్రి కారుమూరి, కమిషనర్ బీవీ రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు

తణుకు అర్బన్: పేదింటి బిడ్డలను జాతీయ స్థాయి క్రీడాకారులుగా మలిచేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూలులో బుధవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలు ముగిసిన సందర్భంగా విజేతలైన క్రీడాకారులకు మంత్రి కారుమూరి చేతులమీదుగా బహుతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు క్రీడా పోటీల్లో రూ.120 కోట్ల బడ్జెట్‌తో ఏకకాలంలోనే సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేసే విధంగా ఆడుదాం ఆంధ్రను రూపకల్పన చేయడం శుభపరిణామమన్నారు. ఈ రకమైన క్రీడా పోటీల ద్వారా మట్టిలో మాణిక్యాలుగా ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ఈ పోటీలను చూస్తుంటే ఇంతమంది క్రీడాకారులు మన ప్రాంతంలో ఉన్నారా అనే విధంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించిన తణుకు నియోజకవర్గ పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులను మంత్రి కారుమూరి ప్రత్యేకంగా అభినందించారు. మునిసిపల్ కమిషనర్ బీవీ రమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ బహుమతి ప్రదానోత్సవంలో ఎంఈవోలు మురళి సత్యనారాయణ, హైమావతి, మునిసిపల్ డీఈఈ కొవ్వూరి ఈశ్వరరెడ్డి, ఏఈ డి.రామకిషోర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, నాయకులు రేలంగి రాంబాబు, జిలాని, వై.రామకృష్ణ, తణుకు అత్తిలి, ఇరగవరం మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ప్రభుత్వ బేసిక్ స్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

పెంటపాడు: మండలంలో ప్రభుత్వ బేసికల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జగనన్న డిజిటల్ విద్య కార్యక్రమంలో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు నలిమిల్లి విజయానందరెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. విద్యతోనే దేశం అభివృద్ధి సాధిస్తుందన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు అందిస్తున్న కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. అలాగే జెడ్పీచైర్మన్ ఘంటా పద్మశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10 వతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను బుధవారం బేసిక్‌స్కూలు విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు ఎంఈవోలు టీవీ రామకృష్ణ, ఎం.శ్రీనివాస్‌లు, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం అరుణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కళింగ లక్ష్మణరావు, బర్ల జయరాంబాబు, బందారు రాంబాబు, పార్వతి, కుదుళ్ల నారాయణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ సేవా పథకం



వీరంపాలెంలో జరిగిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాట్లాడుతున్న వక్తలు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని వీరంపాలెం గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా రైతు సదస్సు, ప్రదర్శనను రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్యామ్ రాజ్ నాయక్ తెలిపారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి చెందిన శాస్త్రవేత్తలు, కేవీకే (ఉండి) శాస్త్రవేత్తలు తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం బేయర్ క్రాప్ సైన్స్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, కేవీకే తదితర వ్యవసాయ రంగానికి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్టేరు కేవీకే పరిశోధన డైరెక్టర్ భరతలక్ష్మి, ఉండి కేవీకే, ఏరువాక కేంద్రం (పెద్దాపురం) శాస్త్రవేత్తలు టి.ఉషారాణి, కే.వసంతభాను, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పి.అమ్మాజీ, జి.రమేష్, వీరంపాలెం నాయకులు కేతిరెడ్డి రామ చ్రందారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బులు) తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి



సమావేశంలో మాట్లాడుతున్న డైమండ్స్ సభ్యులు

అత్తిలి: బాలికలు తమజీవిత లక్ష్యాలను సాధించడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని మంచిలి సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి మహాలక్ష్మి అన్నారు.జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అత్తిలి మండలం ఆరవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం బాలికల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి అనంతలక్ష్మి, మహిళా సంరక్షణ అధికారిణి లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉండ్రాజవరపు రాణి, వివిఎస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను విద్యావంతులుగా మారుద్దాం

తాడేపల్లిగూడెం (టీఓసీ): నవ సమాజ నిర్మాణానికి బాటలు వేసేందుకు ఆడపిల్లలను విద్యావంతులుగా మారుద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. డైమండ్స్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులకు స్నాక్స్, స్వీట్లు పంపిణీ చేశారు. హెచ్ఎం జ్యోతి, కె.వెంకటేశ్వరరావు, యర్రా ఆంజనేయస్వామి, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వరయ్య, ఎం.చంద్రకుమారిలు పాల్గొన్నారు. అదే విధంగా లియో, వశిష్ట లియో క్లబ్స్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేతా కమల, లంకా శ్రీనివాస్, చిక్కాల భ్రమరాంబికా, ఆశా, అమృత నందిని, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



అత్తిలి: మాట్లాడుతున్న సూపర్‌వైజర్ మహాలక్ష్మి

ఘనంగా వాసవి, వనిత క్లబ్‌లు ప్రమాణ స్వీకారోత్సవం



వాసవి, వనిత క్లబ్‌లు ప్రమాణ స్వీకారోత్సవం

తాడేపల్లిగూడెం (టీఓసీ): వాసవి క్లబ్, వనిత క్లబ్‌లు ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకపరమేశ్వరీ ఆడిటోరియంలో బుధవారం 2024 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షుడిగా నున్న ఆనంద్, సెక్రటరీ సీహెచ్‌వీఆర్ గుప్తా, కోశాధికారిగా కర్నాటి రంగారావు, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా పొన్నగంటి స్వర్ణ కాంతి, సెక్రటరీగా కొనకళ్ళ ప్రభ, కోశాధికారిగా నూలు ఫణి శ్రీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్య వైశ్య ప్రముఖులకు సత్కారాలు జరిగాయి. ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు బోడా సాయి సూర్య ప్రకాష్, జిల్లా గవర్నర్ వలివేటి ప్రసాద్, ఆర్యవైశ్యసంఘం గౌరవాధ్యక్షుడు మారం వెంకటేశ్వరరావు, మండవల్లి నాగేంద్రరావు, వబిలిశెట్టి నటరాజ్, మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, కె.హరనాథ్, మండ బ్రహ్మాజీ, నున్న బాల త్రిపుర సుందరరావు, హేమ సుందర్, ఆలపాటి అచ్యుత లక్ష్మి, జయవరపు లక్ష్మి, నున్న నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం



తణుకులో ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లు తీసుకున్న విద్యార్థులతో మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతంతో పాటు విద్యారంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూలు క్రీడా ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కారుమూరి విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యాబోధనలో సాంకేతికతను జోడించి విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ విద్యను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఉపాధ్యాయుల బోధనతో పాటు అంతర్జాలంలో ఉన్న విద్యాసామాగ్రిని అందిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ట్యాబ్‌లు విద్యార్థులకు సద్వినియోగపడుతాయని అన్నారు. నియోజకవర్గంలోని తణుకు మున్సిపాల్టీ, తణుకు మండలంలోని 850 మంది 8వ తరగతి విద్యార్థులకు ఈ ట్యాబ్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు మురళి సత్యనారాయణ, హైమావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతల స్వీకరణ




సుబ్రహ్మణ్యం

తాడేపల్లిగూడెం అర్బన్: విజయవాడ టూటౌన్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఎ.సుబ్రహ్మణ్యం తాడేపల్లిగూడెం పట్టణానికి బదిలీ అయ్యారు. బుధవారం ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ శాంత్రిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

నేటి నుంచి ప్రజాదీవెన యాత్ర

తణుకు అర్బన్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇరగవరం మండలం పేకేరు గ్రామం నుంచి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుచే ప్రజాదీవెన యాత్ర ప్రారంభించబడుతుందని తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయం బుధవారం తెలిపింది. ఈ ప్రజాదీవెన యాత్రలో పార్టీ శ్రేణులతోపాటు మంత్రి కారుమూరి అభిమానులు,ప్రజానీకం పాల్గొనాలని కోరారు.

యువశక్తితోనే దేశాభివృద్ధి సాధ్యం



క్రీడలను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో

పెంటపాడు: యువక్రీడా శక్తితోనే దేశాభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఆడుదాం.. ఆంధ్ర క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో చెన్నయ్య, ఎంపీడీవో సీహెచ్ బాలాజీలు పేర్కొన్నారు. బుధవారం పెంటపాడు ఎస్టీపీఎస్ హిందూ హైస్కూల్లో ఆడుదాం.. ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు. విన్నర్ టీం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ ఈ పోటీలను ప్రారంభించగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ప్రతిభ కనపరచిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీసభ్యులు రెడ్డి సూరిబాబు, ఎంఈవో టీవీ రామకృష్ణ పార్టీ నాయకులు నల్లమిల్లి విజయానందరెడ్డి బర్ల జయరాంబాబు, బందారు రాంబాబు, గ్రామ కార్యదర్శి రామారావు, ఈవోపీఆర్డీ ప్రసాద్, పీఈటీలు సత్తి కన్నారెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, సాయి హరనాథ్‌రెడ్డి, యోహాన్, కృపావరం, వైశాలి, ఉమామహేశ్వరి, యోగా గురువు శ్రీనివాస్‌లు ఆడించారు. గూడెం పట్టణం, రూరల్ గ్రామాలకు చెందిన పీఈటీలు, గ్రామాల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధుల మళ్లింపుపై విచారణ

తణుకు టౌన్: వేల్పూరు గ్రామ పంచాయతీ నిధులను వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు మళ్లించిన వ్యవహారంపై డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్.నాగలత బుధవారం విచారణ నిర్వహించారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.17.90 లక్షలను ఇటీవల పంచాయతీలో ప్లంబర్‌గా పనిచేస్తున్న ఓ ఉద్యోగి బ్యాంక్ ఖాతాకు, అతని ఖాతా నుంచి పంచాయతీ కార్యదర్శి గంగాధరరావు వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు ఈ నిధులు మళ్లించినట్లు తమకు ఫిర్యాదు అందిందన్నారు. విచారణ పూర్తి చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని నాగలత చెప్పారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన జాతీయ నాణ్యత హామీల బృందం



అత్తిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన వైద్య బృందం

అత్తిలి: జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు బృందం వైద్యులు డాక్టర్ శాంతరూపబసు, డాక్టర్ సునీల్‌వర్మ బుధవారం అత్తిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్, సిబ్బంది సేవలపై రోగులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో లేబొరేటరీ రూం, వార్డులను పరిశీలించారు. చిన్నపిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు సరైన పద్ధతిలో చేస్తున్నారో లేదా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి సంబంధించిన పలురికార్డులను బృంద సభ్యులు తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రెండు రోజుల పాటు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల బృందం పర్యవేక్షిస్తుందని అత్తిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె నాగరాజు చెప్పారు. వైద్యులు డాక్టర్ ఆర్ సురేఖ, ఎ అనిత, సీహెచ్ఓ పి మురళి, హెచ్ఈ జి ప్రమీలారాణి, హెచ్‌వీ పి అమ్మాజీ, హెచ్ఎస్ వెంకట్రాజు, ఎంపీహెచ్‌ఏ జెఎస్ గనిరాజు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయం

తాడేపల్లిగూడెం అర్బన్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కర్రి భాస్కరరావు అన్నారు. స్థానిక 12వ వార్డులో రెండవరోజు వార్డు బాటను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 12వవార్డుకు చెందిన శ్రీరంగం విశ్వేశ్వరరావు గత రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈయనకు పింఛన్ మంజూరు చేయడానికి దరఖాస్తు సిద్ధం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. కోడే శ్రీను, చామన సూర్యచంద్రరావు, ఆరమిల్లి రవి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ చేనేత విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా సాయి

పెంటపాడు: వైఎస్సార్ సీపీ చేనేత విభాగం గూడెం నియోజకవర్గ అధ్యక్షుడిగా రామచంద్రపురం గ్రామానికి చెందిన తిప్పా శివసాయి సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఉపాధ్యక్షునిగా నిల్లా మల్లికార్జునుడు, ప్రధాన కార్యదర్శిగా చల్లా శ్రీనివాస్, కార్యదర్శిగా నిల్లా సాంబమూర్తి, సంయుక్త కార్యదర్శిగా నిల్లా నాగేశ్వరరావులను నియమితులయ్యారు.

మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

ఇరగవరం: మండలంలోని రేలంగి గ్రామంలో బుధవారం మహిళలకు ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్ట్ క్యాంపును బీజేపీ నాయకుడు ఉపసుపులేటి వెంకట రామారావు దంపతుల ఆర్థిక సహకారంతో ఉమెన్ హెల్త్ కేర్ సొసైటీ బెంగళూరు సంస్థ ఏర్పాటు చేసింది. మహిళలకు ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్‌లో మహిళల్లో ఉండే కొవ్వు గడ్డల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. దీనిపై మూడు రోజులపాటు మహిళలకు అవగాహన కల్పిస్తామన్నారు.